TELTEL/12233

# మన ప్రజా ప్రతినిధి

దినపత్రిక

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 24 ఆదివారం, నవంబర్ 17 2024, పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు

సంప్రదించండి

7382966665

7382566600



● ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే, అజిత్ పవార్ లు కాలరాసారు ● తెలంగాణ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసింది ● మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం ● ఏడాది కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం ● మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి

## శిండే.. అజిత్ పవార్‌లు గుజరాత్

# గులాంలుగా మారారు

**చంద్రాపూర్,నవంబర్ 16:** శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర చంద్రాపూర్ నియోజవర్గం గుగ్గూస్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. ?మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. ఏడాది కాలంలో తెలంగాణలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చామని క్లారిటీ ఇచ్చారు. ఈ దేశంలో గుజరాత్ సహా ఏ రాష్ట్రంలోనూ ఏడాది కాలంలో 50 వేల ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు.మహారాష్ట్రలో ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే అజిత్ పవార్ కాలరాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రాపూర్ లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ పడ్ వేకర్ ను 50 వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ ప్రవీణ్ ను గెలిపిస్తే మీకు ఇక్కడ ఒక అన్న ఉంటారు హైదరాబాద్ లో మరో అన్నగా నేను ఉంటా అన్నారు.

వివరాలు 2లో

## బీఆర్ఎస్ ఒక సామాన్య శక్తి కాదు..

### బీఆర్ఎస్‌కు లక్షలాది మంది కార్యకర్తలు
### కుల, మతాలకు అతీతంగా బీఆర్ఎస్ పాలన



**హైదరాబాద్, నవంబర్ 16 :** మాజీ సీఎం కేసీఆర్ అంటే ఓ వ్యక్తి కాదని.. ఆయన దేశానికి ఒక దిక్సూలా మారి రాష్ట్రం సాధించిన విషయం అందరికీ తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీకి పల్లెల్లో, పట్టణాల్లో లక్షలాది మంది కార్యకర్తలు ఉన్నారని కేటీఆర్ తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. మీ అందరికీ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు తెలుసు. ఏ జరుగుతోందో మీకు తెలుసు. మీకు ఒక్క విషయం ప్రత్యేకంగా గుర్తు చేస్తున్నాను. రాష్ట్ర ఏర్పడిన సమయంలో హైదరాబాద్‌లో ముఖ్యంగా రాజేంద్ర నగర్‌తో పాటు పలు నియోజకవర్గాల్లో అనుమానాలు ఉండేది. హైదరాబాద్‌కు పెట్టుబడులు రావు.. ఉన్న పెట్టుబడులు తరలిపోతాయి.. అభివృద్ధి కుంటుపడతది.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటది. హిందూ ముస్లింల మధ్య గొడవలు జరుగుతాయని ప్రచారాలు జరుగుతుండేవి. కానీ కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి మన కులంగా, సంక్షేమమే మన మతంగా అందర్నీ కలుపుకొని పోయి సమపాలల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు

వివరాలు 2లో

## కుటుంబ సమగ్ర సర్వేపై కీలక వాక్యాలు చేసిన మంత్రి పొన్నం....



**హైదరాబాద్, నవంబర్ 16 :** తెలంగాణలో ప్రస్తుతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతున్న విషయం మనకు తెలిసిందే. ఈ సర్వేలో భాగంగా ఎన్యూమరేటర్ లను నియమించారు. వీరు ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి ఆ ఇంట్లో వారందరి విషయాలను అడిగి తెలుసుకుని సర్వే చేస్తున్నారు.ఇకపోతే ఈ సర్వేకు రాష్ట్రవ్యాప్తంగా కాస్త వ్యతిరేకత కూడా వస్తున్న సంగతి తెలిసిందే. కొంతమంది ఈ సర్వే పూర్తి స్థాయిలో సహకరించి ఎన్యూమరేటర్లకు పూర్తి వివరాలను తెలియజేయగా

వివరాలు 2లో

# బాసరలో ఉద్రిక్తత






● ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉంటుంది ● ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి మా నినాదం ● భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యం ● హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ ● ఉగ్రవాదులు భారత్‌ను భయ పెట్టలేరు ● పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరిన ప్రధాని

## బాజాపా ప్రభుత్వంలో

# అభివృద్ధికి ప్రాధాన్యత

**న్యూఢిల్లీ, నవంబర్ 16:** ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరారు. ఉగ్రవాదులు తమ ఇళ్లలో కూడా సురక్షితంగా ఉండలేకపోతున్నారన్నారు. భయం భయంగా జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మోడీ అన్నారు.శనివారం హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని ఉగ్రవాదం, అభివృద్ధి, ప్రభుత్వ విధానాలపై కూలం కషంగా చర్చించారు. సదస్సు ప్రాంగణంలో ప్రదర్శించిన 26/11 ముంబయి పేలుళ్ల కథనాలను వీక్షించిన ఆయన ఆ ఘటనపై స్పందించారు. "ఈ రోజు నేను 26/11 దాడికి సంబంధించిన నివేదికలను ఎగ్జిబిషన్‌లో చూశాను. ఆ సమయంలో ఉగ్రవాదం భారతీయులకు పెద్ద ముప్పు. ప్రజలు సురక్షితంగా లేరని భావించారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఇప్పుడు ఉగ్రవాదులు తమ సొంత ప్రదేశాల్లో కూడా సురక్షితంగా లేరు. భయంభయంగా బతుకుతున్నారు. ఇక, వారు మనల్ని భయపెట్టలేరు" అని ఆయన అన్నారు.అనంతరం మోడీ తమ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఎప్పుడూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉందని

వివరాలు 2లో

## నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు..

- రెండు రోజుల పాటు 3 పరీక్షల నిర్వహణ
- రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల ఏర్పాటు
- పరీక్షలకు హాజరుకానున్న 5.36 లక్షల అభ్యర్థులు
- పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు







### ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై

# ఈడీ కొరడా

### అమిత్ షా, నడ్డా, ఖర్గే, రాహుల్ గాంధీలకు ఈసీ

## లగచర్ల ఘటనలో

# దర్యాప్తు ముమ్మరం

### మరో 8 మంది అరెస్ట్.. కలెక్టర్‌కు అదనపు భద్రత



**వికారాబాద్,నవంబర్16:** లగచర్లలో అధికారులపై దాడి కేసు దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు. తాజాగా మరో 8 మందిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. వీరిని పరిగి పోలీసు స్టేషన్‌కు తరలించారు. వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరచనున్నారు. ఈ కేసులో ఇప్పటికే 17 మందిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి చర్లపల్లి జైలులో ఉన్నారు, మిగతా 16 మందిని పరిగి నుంచి సంగారెడ్డి జైలుకు తరలించారు. మరోవైపు లగచర్ల ఘటనపై వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో

వివరాలు 2లో

### శంషాబాద్‌లో విమానానికి బాంబు బెదిరింపు

హైదరాబాద్, నవంబర్ 16 : విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ ఆగడం లేదు. తాజాగా బాంబు బెదిరింపులతో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానం అత్యవసరంగా ల్యాండింగ్ అయ్యింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి బ్యాంకాక్‌కు విమానం బయలుదేరింది. అయితే విమానం బయలుదేరిన కాసేపటికే ఓ కాల్ కాలవడంతో ఎమర్జెన్సీగా విమానాన్ని ల్యాండ్ చేశారు. విమానంలో బాంబు ఉందంటూ ఓ అజ్ఞాత వ్యక్తి ఫోన్ చేసి చెప్పడంతో వెంటనే విమానాన్ని తిరిగి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండింగ్ అయ్యింది. విమానంలో ప్రయాణికులను దింపి భద్రతా సిబ్బంది తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో ఎటువంటి బాంబు లేదని నిర్ధారించారు. ఇది ఫేక్ కాల్‌గా అధికారులు తేల్చారు.

### మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం

**- ఐదుగురు విద్యార్థులను సస్పెండ్ చేసిన ప్రిన్సిపల్**

నల్లగొండ,నవంబర్16:నల్గొండ జిల్లా మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం రేపింది. జూనియర్లను ర్యాగింగ్ చేసిన ఐదుగురు విద్యార్థులను కాలేజ్ ప్రిన్సిపల్ సస్పెండ్ చేశారు. కాగా, మెడికల్ కాలేజీలో చదువుతోన్న అభినవ్, మనీదీప్, బాలరాజ్, శరత్, నరేష్ తమను ర్యాగింగ్ చేస్తున్నారని కొందరు విద్యార్థులు ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. బాధిత విద్యార్థుల కంప్లైంట్ మేరకు ర్యాగింగ్ ఘటనపై ప్రిన్సిపాల్ విచారణ జరిపారు. అభినవ్, మనీదీప్, బాలరాజ్, శరత్, నరేష్ జూనియర్లపై ర్యాగింగ్?కు పాల్పడ్డట్లు తేలడంతో ఐదుగురిని ప్రిన్సిపల్ కాలేజీ నుండి సస్పెండ్ చేశారు. ర్యాగింగ్ కారణంగా ఐదుగురు విద్యార్థులపై సస్పెండ్ వేటు పడటంతో నల్లగొండ మెడికల్ కాలేజీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బాజాపా ప్రభుత్వంలో అభివృద్ధికి ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. 'ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి' అనేది తమ ప్రభుత్వ స్పష్టమైన లక్ష్యమన్నారు. తాము ప్రజా ప్రయోజనాల దిశలో మాత్రమే పయణిస్తున్నామన్నారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశాన్ని సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం, భారతీయులు తమ నమ్మకాన్ని అందించారని, ఆ నమ్మకాన్ని పూర్తి చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని ఆయన అన్నారు. సోషల్ మీడియా ద్వారా వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారం, పుకార్లను కూడా ఆయన ప్రస్తావించారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో యువతలో రిస్క్ తీసుకునే స్ఫూర్తి కొరవడిందని, అయితే గత 10 ఏళ్లలో ఇది పూర్తిగా మారిపోయిందని ప్రధాని మోడీ తెలిపా రు. ప్రస్తుతం భారతదేశంలో 1.25 లక్షలకు పైగా నమోదైన స్టార్టప్‌లు ఉన్నాయని, మన యువత దేశం గర్వించేలా చేయా లని ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన పారిశుధ్యం, ఉపాధి కల్పన పథకాలను కూడా ప్రధాని ప్రస్తావించారు. "మన దేశంలో మరుగుదొడ్లు నిర్మించాలనే ప్రచారం ప్రారంభించబడింది. ఈ పథకం పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంలో మాత్రమే కాకుండా ఉపాధిని సృష్టించడం, ఆర్థిక వ్యవస్థను పెంపొందించడంలో సహాయపడింది. ఈ పథకం గౌరవం, భద్రతను అందిస్తుంది." అని తెలిపారు.

### లగచర్ల ఘటనలో దర్యాప్తు ముమ్మరం

(మొదటి పేజీ తరువాయి)

ఇదిలావుంటే వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి జరిగిన క్రమంలో ఆయనకు భద్రతను పెంచారు. కలెక్టర్‌కు అదనంగా ఇద్దరు ఏఆర్ గన్‌మెన్‌లను పోలీస్ శాఖ కేటాయించింది. ఇండస్ట్రియల్‌కారిడార్ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై లగచర్లలో దాడి జరిగిన సంగతి తెలిసిందే. వికారాబాద్ జిల్లా దుద్యాల, లగచర్ల, పోలేపల్లిలోని 1,350 ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్‌ఏర్పాటు కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. మొదట ఫార్మా విలేజ్ ఏర్పాటు చేద్దామని అనుకున్నా స్థానికుల నుంచి వ్యతిరేకత రావడంతో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు నిర్ణయించింది. ఇందులో భాగంగానే దుద్యాలలో అధికారులు గ్రామసభ, ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేశారు. తీరా అక్కడికి వెళ్లగానే దాడికి పాల్పడ్డారు.

### ట్రంప్‌ని చంపడానికి ప్రయత్నించబోం

న్యూఢిల్లీ, నవంబర్ 16: అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ని చంపే ప్రయత్నం చేయబోమని ఇరాన్ గత నెలలో అమెరికాకు తెలియజేసినట్లు తెలుస్తోంది. అమెరికా అధికారులు ఈ విషయాన్ని వాల్ స్ట్రీట్ జర్నల్‌తో పంచుకన్నారు. అక్టోబర్ 14న ఇరాన్ ఈ మేరకు అమెరికకు హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ట్రంప్‌కి వ్యతిరేకంగా ఏదైనా బెదిరింపులు యూఎస్ జాతీయ భద్రతకు సంబంధించిన అత్యున్నత ఆందోళన అని బైడెన్ ప్రభుత్వం ఇరాన్‌కి స్పష్టం చేసిందని, అలాంటి ఏ చర్యనైనా యుద్ధ చర్యగా పరిగణిస్తామని యూఎస్ అధికారులు తెలిపారు.

# శిండే.. అజిత్ పవార్‌లు గుజరాత్ గులాంలుగా మారారు

(మొదటి పేజీ తరువాయి)

ఇక రేపు ఇక రెండోరోజు ఆదివారం ఉదయం నాగ్‌పూర్ నుంచి నాందేడ్ చేరుకుంటారు. నయగావ్, భోకర్??, షోలాపూర్? నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ప్రచారం అనంతరం అక్కడి నుంచి మళ్లీ హైదరాబాద్ కు తిరిగి రానున్నట్లు తెలుస్తుంది. ఈ నెల 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి మధ్య హోరాహోరీ పోరు సాగుతోంది. ఈ నేపథ్యంలో అధికార ఎన్డీయే కూటమి, విపక్ష ఇండియా కూటమి గెలుపు కోసం శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. కాంగ్రెస్ తరపున ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితరులు ప్రచారం చేస్తున్నారు. ఎన్డీయే కూటమి తరపున ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రచారం చేస్తున్నారు. తెలుగువారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌కు చెందిన రాష్ట్ర మంత్రులు, ఎంపీలు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎన్డీయే నుంచి కేంద్రమంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రచారంలో సందడి చేశారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే ముంబైలో బీజేపీ నేతలు తమ మిత్రపక్షం ఏపీ సీఎం చంద్రబాబు బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను ప్రచారానికి ఆహ్వానించారు. ఈనేపథ్యంలో నేడు పవన్ కళ్యాణ్ ప్రచారం చేపట్టారు.

## బీఆర్ఎస్ ఒక సామాన్య శక్తి కాదు..

(మొదటి పేజీ తరువాయి)

అందించారు. ఆ విధంగా పదేండ్లు నాటి సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని పరిపాలించారు. దీంతో అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఎమ్మెల్యేలు పార్టీని వదిలిపెట్టిపోయినా.. పదవుల కోసం పోయినా మేం మాత్రం మీతో ఉంటామని పార్టీని వదిలిపెట్టకుండా ఉన్న గులాబీ సైనికులకు శిరసు వంచి నమస్కరిస్తున్నాను. కష్టాలు అందరికి వస్తాయి. గెలుపోటములు కొత్తకాదు. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు ఆయన వెంట పిడికెడు మంది ఉండే. ఇవాళ లక్షలాది కార్యకర్తలు ఉన్నారు. పల్లె పట్టణాల్లో బీఆర్ఎస్ పార్టీ విస్తరించింది. కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు. కొందరు పిచ్చి కలలు కంటున్నారు. కేసీఆర్, బీఆర్ఎస్‌ను ఫినిష్ చేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నారు. నీలాగా ఈ 24 ఏండ్లలో చాలా మంది ప్రగ్భలాలు పలికారు.. పిచ్చి ప్రేలాపనలు చేశారు. కేసీఆర్‌ను ఫినిష్ చేస్తా అన్నవారే ఫినిష్ అయ్యారు. చరిత్రలోకి తొంగి చూడాలని రేవంత్‌ను కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కేసీఆర్ నడుం బిగించకపోతే ఇవాళ సీఎంగా రేవంత్ ఉంటుండేనా అని ఆలోచించాలి. అధికారం, పదవులు తాత్కాలికం. కానీ ప్రజల గుండెల్లో స్థానం శాశ్వతంగా ఉంటుంది. అది కేసీఆర్‌కు మాత్రమే సొంతమనే మాట విజ్ఞప్తి చేస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.

# నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు..

- రెండు రోజుల పాటు 3 పరీక్షల నిర్వహణ
- రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల ఏర్పాటు
- పరీక్షలకు హాజరుకానున్న 5.36 లక్షల అభ్యర్థులు
- పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు






/హైదరాబాద్, నవంబర్ 16 :రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో గ్రూప్-3 పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఏర్పాట్లు పూర్తి చేసింది. మొదటి రోజు రెండు పరీక్షలు, రెండో రోజు ఒక పరీక్షలు నిర్వహిస్తారు. 17న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. పేపర్-3 పరీక్ష 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో జరిగే గ్రూప్-3 పరీక్షలకు 5.36 లక్షల మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇప్పటికే 80 శాతం మంది విద్యార్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని టీజీపీఎస్సీ తెలిపింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 1,388 గ్రూప్-3 పోస్టుల భర్తీకి డిసెంబర్ 2022లో నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-3 పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు అప్పగించింది. పరీక్షా కేంద్రాలను స్వయంగా తనిఖీ చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిని టీజీపీఎస్సీ కార్యాలయానికి అనుసంధానం చేసి నేరుగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నారు. గ్రూప్-3 అభ్యర్థులను పరీక్ష సమయానికి గంటన్నర ముందుగా పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రానికి కనీసం గంట ముందుగా చేరుకోవాలని టీజీపీఎస్సీ సూచించింది. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే సెంటర్ల గేట్లను మూసివేస్తామని.. నిమిషం ఆలస్యమైనా అనుమతించమని స్పష్టం చేశారు. ఉద్యోగాల తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లు మరియు ప్రశ్నపత్రాలను భద్రంగా ఉంచుకోవాలని TGPSC సూచించింది. డూప్లికేట్ హాల్ టిక్కెట్లు జారీ చేయబడవు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఈడీ కొరడా

- అమిత్ షా, నడ్డా, ఖర్గే, రాహుల్ గాంధీలకు ఈసీ నోటీసులు




న్యూఢిల్లీ, నవంబర్ 16: బీజేపీ, కాంగ్రెస్ పార్టీల స్టార్ క్యాంపెయినర్లు అయిన అమిత్ షా, రాహుల్ గాంధీలు చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని ఎన్నికల సంఘం శనివారం నోటీసులు జారీ చేసింది. ఇద్దరు చేసిన వ్యాఖ్యలు ఎన్నికల కోడ్‌ని ఉల్లంఘిస్తున్నాయని ఆరోపించింది. బీజేపీ, కాంగ్రెస్ జాతీయాధ్యక్షులు జేపీ నడ్డా, మల్లికార్జున ఖర్గే మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికలకు రెండు రోజుల ముందు, సోమవారం లోగా తమ రెస్పాన్స్ తెలియజేయాలని ఆదేశించింది.నవంబర్ 06న ముంబైలో జరిగిన ఒక సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ%ొ% "మహారాష్ట్ర నుంచి అవకాశాలను, పెట్టుబడులను ఇతర రాష్ట్రాలకు దోచిపెట్టారు" అని అన్నారు. రాహుల్ గాంధీ తప్పుడు ఆరోపణలు చేశారని ఈసీకి బీజేపీ ఫిర్యాదు చేసింది. " రాహుల్ గాంధీ తన ప్రకటనతో మహారాష్ట్ర యువతను రెచ్చగొడుతున్నారు. ఇది జాతి ఐక్యత, సమగ్రతకు ప్రమాదకరం. ఆయన ప్రసంగం అబద్ధాలతో నిండి ఉంది. మహరాష్ట్ర గుజరాత్, ఇతర రాష్ట్రాల ప్రజల మధ్య విభేదాలు, శత్రుత్వం సృష్టించేందుకు ప్రయత్నించారు." అని నవంబర్ 11న ఈసీ ఎదుట బీజేపీ కంప్లైంట్ చేసింది. నవంబర్ 12న జార?ండ్ ధన్‌బాద్‌లో అమిత్ షా మాట్లాడుతూ%ొ% కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు విభజన, దురుద్దేశపూరిత ప్రకటనలు చేస్తోందని ఆరోపించారు. " అమిత్ షా తన ప్రసంగంలో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు, దేశంలో తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను తొలగించాలని యోచిస్తోందని ఆరోపించారు. " ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నవంబర్ 13న కాంగ్రెస్ ఈసీకి ఫిర్యాదు చేసింది.

# బాసరలో ఉద్రిక్తత



బాసర, నవంబర్ 16: విద్యార్థులకు ఫీజు బకాయిలు, పెండింగ్ స్కాలర్ షిప్స్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు రోడ్డెక్కారు. బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మహా ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం ఫీజు బకాయిలు, స్కాలర్‌షిప్స్ చెల్లించక పోవడంతో విద్యార్థుల చదువులు గాలిలో దీపంలా మారాయని విద్యార్థి సంఘం నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం బిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో ఇసిఐఎల్ వద్ద భారీ ప్రదర్శన నిర్వహించారు. వేలాది మంది విద్యార్థులు పాల్గొన్న ఈ మహా ర్యాలీలో జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య పాల్గొని నిరసన ప్రదర్శనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 16 లక్షల 75 వేల మంది విద్యార్థుల ఫీజులు చెల్లించాల్సి ఉందని అన్నారు. కాంట్రాక్టర్ల బిల్లులు వేలకోట్లు చెల్లిస్తున్న ప్రభుత్వం వందల కోట్లు ఉన్న - విద్యార్థుల స్కాలర్షిప్ బిల్లులు ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు.మూడు సంవత్సరాలుగా విద్యార్థుల స్కాలర్షిప్ బిల్లులు చెల్లించడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11నెలలు గడుస్తున్నా ఒక్క రూపాయి స్కాలర్ షిప్ లకు కూడా నిధుల్విలేదని విమర్శించారు. గత నాలుగు నెలలుగా విద్యార్థులు రోడ్లమీద వచ్చి ఉద్యమాలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆర్థిక శాఖ మంత్రికి కాంట్రాక్టర్లు అంటే చాలా ప్రేమ ఉంది. కానీ విద్యార్థులంటే పట్టించు కోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకపోతే తీవ్రంగా తిరుగుబాటు జరుగు తుందని హెచ్చరించారు. గతంలో స్కాలర్ షిప్ లు, ఫీజుల బకాయిలు చెల్లించాలని కాలేజీ యాజ మాన్యాలు నాలుగు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా కాలేజీ బంద్ చేస్తే విద్యార్థుల చదువు దెబ్బ తింటుందని కాలేజీ యాజమాన్యాలకు నచ్చజెప్పి పునః ప్రారంభ చేసామని, కాని ప్రభుత్వానికి బుద్ధి రాలేదని దుయ్యబట్టారు. ఇప్పుడు అన్ని విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు కలిపి నిరవదికంగా బంద్ చేస్తామని ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో గత 11 నెలల కాలంలో ప్రభుత్వం తెచ్చిన అప్పులు 80 వేల కోట్లైతే ఆదాయం లక్ష కోట్లని, ఇందులో కాంట్రాక్టర్లకు ఎంత చెల్లించారు? ఇతర బిల్లులు ఎన్ని చెల్లించారో శ్వేతపత్రం విడుదల చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. స్కాలర్ షిప్‌లు, ఫీజుల బకాయిలు రూ. 4వేల కోట్లు తక్షణమే చెల్లించాలని కోరారు. కాలేజీ కోర్సులు చదువు తున్న విద్యార్థులకు స్కాలర్షిప్పులు స.రానికి రూ. 5500 చెల్లిస్తే అవి ఎక్కడ సరిపోతాయని కృష్ణయ్య ప్రశ్నించారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో సంవత్సరానికి రూ. 20వేలు, కర్ణాటక రాష్ట్రంలో 15వేలు స్కాలర్‌షిప్ ఇస్తున్నారని తెలిపారు. డిగ్రీలు చదువుకుంటున్న విద్యార్థులకు స్కాలంాషిప్ 20 వేలకు పెంచాలని వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కుటుంబ సమగ్ర సర్వేపై కీలక వాక్యాలు చేసిన మంత్రి పొన్నం....

(మొదటి పేజీ తరువాయి)

మరికొందరు మాత్రం మా వ్యక్తిగత విషయాలు మీకెందుకు తెలియచేయాలి అంటే ప్రశ్నిస్తున్నారు.ఇలా పూర్తి వివరాలను తెలియజేయకపోవడమే కాకుండా తమ ఇంట్లో కారు లేదా కరెంట్ బిల్లు అధికంగా వచ్చిన ఫ్రిడ్జ్ కూలర్లు వంటివి ఉంటే ప్రభుత్వ పథకాలు రాకుండా చేస్తారని అందులో భాగంగానే ఈ సర్వే అంటూ కొంతమంది ఈ సర్వేపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ఇలా సమగ్ర కుటుంబ సర్వే గురించి వస్తున్నటువంటి ఈ తప్పుడు వార్తలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ క్లారిటీ ఇచ్చారు.తెలంగాణలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే ఒక చారిత్రాత్మకమైన సర్వే అని తెలిపారు. ఈ సర్వే కారణంగా ప్రతి ఒక్కరు కూడా వారి పూర్తి వివరాలను తెలియజేయాల్సి ఉంటుందని అయితే ఈ విషయాలన్నింటిని కూడా చాలా గోప్యయంగా ఉంచుతామని తెలిపారు. తమకు సమాచారం ఇవ్వటం వల్ల ప్రభుత్వం నుంచి వచ్చే ఏ ఒక్క పథకం కూడా ఆగిపోదు వీలైతే మరిన్ని పథకాలు రావడానికి కూడా అవకాశం ఉంటుందని వెల్లడించారు.ఈ సర్వేకు ఎలాంటి రాజకీయాలతో పనిలేదు ఈ సర్వే విషయంపై కేబినెట్ ఆమోదం వచ్చిన తర్వాతనే సర్వే చేయడం ప్రారంభించామని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా ఇంటింటికి వచ్చిన ఎన్యూమరేటర్ల పట్ల దుర్భాషలాడిన లేదా వారిపై దాడి జరిగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం హెచ్చరించారు. ఇక చాలామంది బ్యాంక్ ఖాతా గురించి అడిగితే చెప్పడం లేదని మేము బ్యాంక్ డీటెయిల్స్ ఎక్కడ తీసుకోలేదని కేవలం బ్యాంక్ ఖాతా ఉందా లేదా అని మాత్రమే అడుగుతున్నట్టు ప్రభాకర్ తెలిపారు.

## ఫోన్‌ట్యాపింగ్ కేసు దర్యాప్తు వేగవంతం

**విచారణకు హాజరైన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



హైదరాబాద్, నవంబర్ 16 : ఫోన్ ట్యాపింగ్ కేసులో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విచారణకు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఏసీపీ ఆయన్ను విచారిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయనకు ఇటీవల పోలీసులు నోటీసులు అందజేశారు. ఇప్పటికే ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను పోలీసులు విచారించారు. ఇప్పటికే అరెస్ట్ అయిన నలుగురి చరవాణులను పోలీసులు విశ్లేషించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డిఓ



**నేరేడుచర్ల, నవంబర్ 16 (మన ప్రజాప్రతినిధి దిన పత్రిక ):**
మండలంలోని చిలేపల్లి వ్యవసాయ మార్కెట్ చెక్ పోస్ట్ వద్ద ధాన్యం ట్రాక్టర్లకు టోకెన్లు పంపిణీ చేస్తున్న విషయాన్ని శనివారం హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మండల తహసీల్దార్ సైదులు, వ్యవసాయ అధికారి జావేద్ తదితరులు పరిశీలించిన సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో చేస్తున్న సమగ్ర కుటుంబ సర్వే ను ఆర్డిఓ పరిశీలించారు. అనంతరం నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డిఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రానికి భారీగా ధాన్యం వచ్చేటట్లు రైతులను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడిచర్ల మున్సిపాలిటీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొనతం చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కాల నరేందర్ రెడ్డి, బెల్లంకొండ నరసింహారావు, నాయకులు పాండు నాయక్, బారి సోమయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక





**మన ప్రజాప్రతినిధి తుంగతుర్తి** నియోజకవర్గం తిరుమలగిరి మండలం తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా ఆలకుంట్ల బాలకృష్ణ మరియు తిరుమలగిరి వడ్డెర సంఘం మండల అధ్యక్షులుగా కోడిదల రాజు గారి ఆధ్వర్యంలో తిరుమలగిరి మండల ఉపాధ్యక్షులు రూపని వీరబాబు మరియు గౌరవాధ్యక్షులు తిరుమలగిరి మండల యూత్ అధ్యక్షులుగా వల్లపు సతీష్ గార్లను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా నాయకులు గొలుసుల మహేష్ రూపని శ్రీను రూపిని విజయ్ వల్లపు సురేష్ భాను కొడిదల మహేష్ తదితరులు పాల్గొన్నారు

# నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి టౌన్ ప్లానింగ్ తో సమావేశం



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కీసర నాగారం** నాగారం పురపాలక సంఘం కార్యాలయం నందు మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి ఎల్ఆర్ఎస్ -2020 పైన టౌన్ ప్లానింగ్ సిబ్బందితో మీటింగ్ నిర్వహించి, ఎల్ఆర్ఎస్ -2020 ప్రక్రియ గురించి మాట్లాడుతూ, ధరఖాస్తులు పరిశీలించి, ప్రక్రియ వేగవంతం చేయుటకు తగు సూచనలు మరియు సలహాలు ఇస్తూ, డిసెంబర్ మాసము లోపు పూర్తి చేయుటకు ఆదేశాలు జారీ చేయనైనది. ఈ సమావేశం నందు మేనేజర్ చెంద్రహాశేఖర్ మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం జిల్లా మహా సభలను జయప్రదం చేయాలి

### సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను



**నేరేడుచర్ల,నవంబర్ 16 (మన ప్రజా ప్రతినిధి దిన పత్రిక ):**ఈనెల 29, 30 డిసెంబర్ 01 తేదీల్లో జరిగే సిపిఎం పార్టీ జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను కోరారు. శనివారం మండలంలోని పెంచికల్ దిన్న గ్రామంలోని అరిబండి ఓంకార్ భవన్ వద్ద జిల్లా మహాసభల పోస్టర్లు ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ ఈనెల 29న సూర్యాపేటలో భారీ బహిరంగ సభ జరగనుందని, ఇట్టి బహిరంగ సభకు కేంద్ర నాయకత్వం హాజరవుతున్నందున ఈ ప్రాంత రైతులు రైతు కూలీలు కార్మికులు కర్షకులు మేధావులు సబ్బండ వర్గాల ప్రజలు హాజరై బహిరంగం సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మచ్చ నాగేశ్వరరావు, గ్రామ శాఖ కార్యదర్శి అల్వాల శ్రీధర్, పాలకూరి రాములమ్మ, అరిబండి ప్రసాద్ రావు,ఎల్లబోయిన గంగమ్మ, చావ సీతారాములు,పగిడి వీరయ్య, పెండెం సైదులు, కుక్కల రామారావు, సిరికొండ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం

**నేరేడుచర్ల,నవంబర్ 16 (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):**



మండలంలోని కల్లూరు గ్రామంలో శనివారం అయ్యప్ప స్వాములకు కార్తీక మాసం సందర్భంగా జనసేన పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కార్తీక మాసంలో చతుర్మాస దీక్షలో ఉంటారనిఅన్నారు. కార్తీక మాసం అంటే భారతదేశం అంతా భక్తిశ్రద్ధలతో ప్రజలు పూజలలో పాల్గొంటారు. ఈ కార్తీక మాసంలోనే అయ్యప్ప స్వాములు మాల ధరించి అయ్యప్ప స్వామిని స్మరిస్తూ నలబై ఒక్క రోజులు దీక్షలు చేపడతారని తెలిపారు. అయ్యప్ప స్వామి మాల వేసుకున్న ప్రతి ఒక్కరికి నమస్కరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అంజి,కల్లూరు గ్రామంలోని అయ్యప్ప స్వాములు గుడుగుంట్ల బిక్షం, అనంతు నాగరాజు,బుడిగే మట్టయ్య, మేకపోతుల గోపి, రమేష్, వీరాస్వామి, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి పూజ లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కాప్రా**
ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని కమలా నగర్ లో గల శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం వద్ద నిర్వహించిన అయ్యప్ప స్వామి పూజ మరియు అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగింది.
ఈ కార్యక్రమంలో డి ఆర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

### ... బీమా సౌకర్యం పిఎఫ్ ఈఎస్ఐ కల్పించాలని డిమాండ్ అమ్ముల బాల్ నర్సయ్య



**మన ప్రజా ప్రతినిధి కొండపాక/కుకునూరు పల్లి మండల్...**
మంగోల్ గ్రామంలో హమాలి కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నరసయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హమాలి కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ... హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి పనిచేస్తున్న స్థలంలో సౌకర్యాలు కల్పించాలని, అమాలి కార్మికులు పనిచేయకపోతే ప్రజా రవాణా ఆగిపోతుందని గుర్తు చేశారు, కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫ్లమవుతున్నాయని కొనియాడారు, వారికి కనీస వసతులు లేకుండా పని చేయవలసి వస్తుందన్నారు ప్రమాదం జరుగుతే ఆదుకునే నాధుడే లేదని ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని దాంతోపాటు బీమా సౌకర్యం, పిఎఫ్ ఈఎస్ఐ కల్పించాలని డిమాండ్ చేశారు, నిత్యం దుమ్ము ధూళితో అనారోగ్యం పాలైన పట్టించుకునే నాధుడు లేడా అని, కార్మికుల కోసం పోరాడుతున్న సిఐటియు సిపిఎం పార్టీ జిల్లా మూడో మహాసభలు డిసెంబర్ 1,2 తేదీలలో గజ్వేల్ లో నిర్వహించడం జరుగుతుందన్నారు, ఒకటో తారీఖున జరిగే బహిరంగ సభకు అమాలి కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఉమ్మడి మండల నాయకులు బర్మ కొమురయ్య, కుకునూరు పల్లి మండల అమాలి వర్కర్స్, యూనియన్ మండల అధ్యక్షులు మీస ఐలయ్య, నాయకులు ఉప్పలయ్య,ఈరు కిష్టయ్య, బసవరాజుల కిషన్, నంగి కనకయ్య, తోడేటి మహేష్, లాగి శెట్టి గణేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

# నారా రామ్మూర్తి నాయుడు మృతికి సంతాపం తెలిపిన ఎస్.ఐ.ఆర్.జి.వై.ఎఫ్



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 16.** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు గతంలో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు,చంద్రగిరి మాజీ టిడిపి ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతికి సంతాపం వ్యక్తం చేశారు సౌత్ ఇండియా రాహుల్ గాంధీ యూత్ ఫోర్స్ నాయకులు చీళ్ళ నాగేశ్వరరావు పసల ఏడుకొండలు.స్వర్గీయ రామ్మూర్తి నాయుడు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే గా, కొంతకాలం కాంగ్రెస్ పార్టీ లో కూడా పనిచేశారు అని, మృదు స్వభావం కలిగి, నిర్మోహమాటంగా మాట్లాడే నైజం ఆయన సొంతం అని మీడియా కు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు...

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆలయ చైర్మన్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్ :** అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని అయ్యప్ప స్వామి ఆలయ చైర్మన్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు శనివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలతో జవహర్ నగర్ లోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన తెలిపారు ప్రతి సంవత్సరం వలె ఈ సంవత్సరం కూడా నవంబర్ 16 నుండి డిసెంబర్ 31 వరకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గొడుగు వేణు ముదిరాజ్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి జమాల్ పూర్ నవీన్ కుమార్ అయ్యప్ప స్వాములు రంగ శ్రీమన్నారాయణ బిక్షపతి చెన్నారెడ్డి నరేష్ నర్సింగ్ రావు కృష్ణ అయ్యప్ప స్వాములు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు




# సాబు ఆటో జోన్ డీలర్

**మనప్రజాప్రతినిధి//సిద్ధిపేట,**సాబ్ ఆటో జోన్ డీలర్ సిద్ధిపేట బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో 5.5 వెహికల్ అమ్మకం జరిగినందున సిద్దిపేటలో అశోక్ లేలాండ్ కస్టమర్స్ నీ ఆహ్వానించి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఇదేవిధంగా మాతో ఎల్లప్పుడూ ఇప్పుడున్నట్లుగానే మీ ప్రయాణం కొనసాగించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సిబ్బుల స్వామి, డీఎస్సీలు , కోయడ మధు, గాదగోని మహేష్, కొత్యాల ప్రణేష్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి వాలి బాల్ పోటీలకు సిద్దిపేట విద్యార్థి ఎంపిక

**మనప్రజాప్రతినిధి(సిద్ధిపేట):**



సిద్దిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి మణి ప్రసాద్ ఎస్ జి ఎఫ్ అండర్ 19 రాష్ట్రస్థాయి వాలి బాల్ పోటీలకు ఎంపిక అవ్వడం గొప్ప విషయం అన్నారు జిల్లా ఇంటర్ విద్యాధికారి రవీందర్ రెడ్డి గారు విద్యార్థినీ అభినందించారు ఈ రోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్, సిద్దిపేట ప్రిన్సిపల్ శ్రీ సత్యనారాయణ రెడ్డి గారు ,విద్యార్థి డి మణి ప్రసాద్ ను శాలువాతో సన్మానించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తున్నారనీ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం సంతోషం కరమని ఇలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.ఎస్ జి ఎఫ్ స్పోర్ట్స్ జిల్లా ఇన్చార్జ్ వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థి మణి ప్రసాద్ వాలీబాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచడనీ,కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ రెడ్డి అందించిన ప్రోత్సాహంతో రాష్ట స్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రటరీ మంతెన సమ్మయ్య, స్పోర్ట్స్ ఇన్చార్జ్ అశోక్, స్టూడెంట్ కౌన్సిలర్ కనక చంద్రం, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ దరిపల్లి నగేష్, సీనియర్ అధ్యాపకులు సుధాకర్ రెడ్డి, దేవయ్య , శ్రీనివాస్ రెడ్డి, వెంకటరమణ , రఘురాజ్, గంగాధర్, రాజ్యలక్ష్మి, కొమురయ్య, ప్రసాద్, సత్యనారాయణ, ఫాతిమా ,దాస్ , కౌసర్, విజయ్ ,రాజశేఖర్,బేతి శ్రీనివాస్ , చక్రవర్తి,నవనీత, కుర్షిదా తదితరులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

# గ్రూప్-3 పరీక్ష కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధం -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా, మన ప్రజా ప్రతినిధి నవంబర్ 16:-**జిల్లాలో ఈ నెల 17, 18 తేదీలలో జరుగనున్న గ్రూప్ -3 పరీక్ష కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పరీక్ష నిర్మాణ కొరకు 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 15 వేల 38 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్ష నిర్వహణ కొరకు నోడల్ అధికారి, పోలీస్ నోడల్ అధికారి, రీజియన్ కోఆర్డినేటర్లను నియమించడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రానికి ముఖ్య పర్యవేక్షకులు, ఇన్విజిలేటర్లు, శాఖ అధికారులు, ఐడెంటిటీ, బయోమెట్రిక్ వెరిఫికేషన్, రూట్, జాయింట్ రూట్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ల ను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారని, త్రాగు నీరు, మూత్రశాలలు, నిరంతర విద్యుత్ సరఫరా ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 8:30 గంటలు, మధ్యాహ్నం 2 గంటల లోపు పరీక్ష కేంద్రానికి రావాలని, ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు గేట్లు మూసివేయడం జరుగుతుందని, తదుపరి ఎవరిని అనుమతించడం జరగదని తెలిపారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్, ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, పాస్ పోర్టు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఇతర ఒరిజినల్ ఫోటో ఐడెంటిటీ కార్డు, నలుపు, నీలం బాల్ పెన్నులు తెచ్చుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, పేజర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యులేటర్, ఎనలాగ్, డిజిటల్ గడియారాలు, బ్లూటూత్లు లోపలికి అనుమతించబడవని తెలిపారు. హాల్ టికెట్, వెరిఫికేషన్ కొరకు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష ఓఎంఆర్ విధానం ద్వారా జరుగుతుందని, అభ్యర్థులు హాల్ టికెట్ ప్రకారం వారికి కేటాయించిన గదులలోకి సమయానికి వెళ్లాలని తెలిపారు. ఈ నెల 17న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2, 18వ తేదీ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్- 3 పరీక్షలు ఉంటాయని, ప్రతి పేపర్ 150 ప్రశ్నలు కలిగి 150 మార్కులకు ఉంటాయని తెలిపారు. ఉదయం పరీక్షకు మధ్యాహ్నం 12:30 గంటలు, మధ్యాహ్నం పరీక్షకు సాయంత్రం 5.30 గంటల వరకు అభ్యర్థులు పరీక్ష కేంద్రం గదిలోనే ఉండాలని, పరీక్ష రాసిన అనంతరం ఓఎంఆర్ షీట్లను ఆయా ఇన్విజిలేటర్లకు అందించి పరీక్ష ప్రశ్నాపత్రమును తీసుకువెళ్లవచ్చని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు.

# పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలి

### -సర్వేలో భాగంగా నమూనాలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని పూరించాలి

### -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా మన ప్రజా ప్రతినిధి నవంబర్ 16:-** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలో కుటుంబ సభ్యుల వివరాల సేకరణ కొరకు నిర్దేశించిన నమూనాలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని పూరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ పరిధిలో గల 3, 9, 15 వార్డులలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియ మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్లలోని అన్ని కుటుంబ సభ్యుల వివరాలను పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. సర్వే కొరకు ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలోని ప్రతి అంశానికి సంబంధించి వివరాలు సేకరించాలని తెలిపారు. సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలో భాగంగా పూర్తి స్థాయిలో కుటుంబ సభ్యుల వివరాలు సేకరించాలని తెలిపారు. సర్వే నిర్వహించే ప్రాంతంలో ముందు రోజు సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని, ఇంటి యజమానులు అవసరమైన పత్రాలతో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు ఇక్కట్లు..

### -మరమ్మతులకు నోచుకోని రోడ్డు పనులు... పట్టించుకోని అధికారులు.......



**మనప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం,** ఏర్పేడు మండలంలోని ఏర్పేడు నుంచి వెంకటగిరి వెళ్లే మార్గమధ్యంలో జంగాలపల్లి ఐసర్ సంస్థ వద్ద ఇటీవల కాలంలో ఎస్ ఎస్ కెనాల్ పనులు మార్పులు చేర్పులో భాగంగా జంగాలపల్లి వద్ద రోడ్డుకు మధ్యలో బ్రిడ్జి పనులు మొదలు పెట్టడం జరిగింది ఈ బ్రిడ్జి పనులు చాలా రోజుల నుంచి జరుగుతున్నాయి బ్రిడ్జి పూర్తయి చాలాకాలం జరిగినది. అయినా కూడా అక్కడ ఆ ప్రదేశంలో రోడ్డు పనులు పూర్తి కాకపోవడం ప్రజల్లో అనేక ప్రశ్నలకు తావిస్తుంది. ఇక్కడ రోడ్లో గుంతల వల్ల ప్రతి ఒక్క ఆటో యజమాని అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు ఈ గుంతల్లో పడి తరచు ప్రమాదాలు గురవుతున్నారు. ఇకనైనా ఈ సమస్యను తొందరగా పరిష్కరించాలని అటు ప్రజలు ఇటు వాహనదారులు అధికారులకు మొరపెట్టుకుంటున్నారు...

# కులం మతాలకు అతీతమైనది క్రీడారంగం



**మంచిర్యాల జిల్లా మన ప్రజా ప్రతినిధి, నవంబర్ 16:-**
కుల మతాలకు అతీతంగా సమిష్టిగా ఉండేది క్రీడారంగం మాత్రమే అని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ కే రమా కళ్యాణి తెలిపారు. జిల్లాలోని లక్షెట్టిపేట పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాల మైదానంలో జూనియర్ బాలికల ఉమ్మడి అదిలాబాద్ జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, క్రీడా మైదానంలో క్రీడాకారులు అన్ని మరిచి, తమ జట్టు గెలుపు కోసం పోరాడుతూ సమైక్యతను చాటుతారని, పరస్పర సహకారం నేర్పేది క్రీడా మైదానం అని తెలిపారు. భూమిని సైతం కులమత ప్రాతిపదికన ఏర్పాటు చేస్తున్న నేటి సమాజంలో క్రీడారంగం మాత్రం ఒకటే ఉందన్నారు. అనంతరం ఉమ్మడి అదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేష్ మాట్లాడుతూ, ఎంపిక పోటీల్లో ప్రాబబుల్స్ 20 మంది క్రీడాకారులను ఎంపిక చేసి, వారికి నవంబర్ 19 నుండి 28 వరకు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ బాలికల క్రీడా పాఠశాలలో శిక్షణ శిబిరం నిర్వహించి, తుది జట్టును నవంబర్ 28న ప్రకటిస్తామని తెలిపారు. నవంబర్ 29 నుండి డిసెంబర్ 1 వరకు నిజామాబాద్ జిల్లా ఆలూరు మండలం కల్లడి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల మైదానంలో నిర్వహించు రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ చాంపియన్ షిప్ పోటీల్లో ఎంపిక చేసిన జట్టు పాల్గొంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఈటి లు మమత, రాజేష్, విశాల, దీపిక, కోచ్ అరవింద్, సీనియర్ క్రీడాకారులు ప్రవీణ్, కార్తీక్ లు పాల్గొన్నారు.

# చికెన్ వ్యర్థాల దుర్వాసనతో బాధపడుతున్న ప్రజలు....

**అధికారుల నిర్లక్ష్యం - చికెన్ షాపుల విచ్చలవిడి**
**తీవ్ర వ్యదలు పడుతున్న స్థానికులకు వాహనదారులు**



**మనప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం.**
దుర్గంధకరమైన వాసన వెదజల్లుతూ ఏర్పేడు మండలం అంజిమేడు ఓవర్ బ్రిడ్జి సమీపాన సర్వీస్ రోడ్డుకు ఆనుకుని చికెన్ వ్యర్థాలను పారవేయడం జరిగింది గత రెండు నెలలుగా ఒకే చోట వేయడంతో వాటిలో కుక్కలు పందులు సంచరించడంతో దుర్గంధకరమైన వాసన వెదజల్లుతూ స్థానికులు నిత్యం రోడ్లలో తిరగటంతో అనారోగ్య పాలవడానికి కారణం ఉంటుంది కనుక స్థానికులు ఇబ్బందులు పడక ముందుగానే అధికారులు స్పందించి చికెన్ షాప్ల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇలా గ్రామాల సమీపంలో వేయకుండా చూడాలని కోరుతూ వెంటనే అధికారులు స్పందించి వాటిని శుభ్రపరచక పోతే మేము ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్తామని గ్రామస్తులు తెలిపారు

# వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



**మన ప్రజా ప్రతినిధి నాగల్ గిద్ద మండల్ /16/** సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్ద మండల%ఒ% కేంద్రం పరిధిలోని మానూర్ మండల %జూఖఎం% ఛైర్మెన్ శ్రీకాంత్ తండ్రి కి.శే వీరన్న మొదటి వర్ధంతి కార్యక్రమం లో పాల్గొన్న పి.చంద్ర శేకర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమం తో పాటు లియువ నాయకులు సాగర్ షేట్కర్ మరియు శంకయ్య స్వామి మాజీ ఎంపీపీ. గుండే రావు పాటిల్, విఠల్ రావు పాటిల్, బ్రహ్మానంద రెడ్డి తాజా మాజీ సర్పంచ్లు, నరసప్ప మాజీ ఎంపీటీసీ,మతిన్,తదితరులు పాల్గొన్నారు

# కొత్త మండలానికి 108 అంబులెన్స్ కావాలి




**ప్రజా ప్రతినిధి//నవంబర్16** గుండుమాల్ నారాయపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం కొత్తగా ఏర్పడిన గుండుమాల్,కొత్తపల్లి మండలాలకు కొత్తగా రాబోయే 108 అంబులెన్స్ లు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు గుండుమాల్ మండల తహసీల్దార్ భాస్కర్ స్వామి కి శనివారం వినతి పత్రం ఇచ్చారు.108 డ్రైవర్ సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో 108 ఉంటుందని ప్రజలు ప్రభుత్వ సేవలు వినియోగించుకోవాలని కోరారు.కొస్గి, మద్దూరు మండలలో 108 లు ఉన్నాయి అని అక్కడ నుండి వచ్చే వరకు సమయం హృద అవుతుంది కాబట్టి ప్రభుత్వం త్వరలో రాబోయే 108 వాహనాలను కొత్త మండలం గుండుమాల్ కు వచ్చే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు. కార్యక్రమంలో సాయిబాబా,కృష్ణ,రాజు, సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు

# అంతర్జాతీయ క్రీడల్లో ఎంపికైన తిరుపతి విద్యార్థిని లాస్య.......

**-లాస్య ను ఆశీర్వదించిన మానవతావాదులు "మానవత"చే పదివేలు సాయం**




**మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా,**
అంతర్జాతీయ క్రీడలకు ఎంపికై సింగపూర్ కు వెళ్ళనున్న బిసీఎం హై స్కూల్ విద్యార్థిని లాస్య ను తిరుపతి మానవత సభ్యులు శనివారం ఆశీర్వదించారు. సింగపూర్ లో విజయం సాధించి దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని మానవత చైర్మన్ భార్గవ, కో చైర్మన్ మాధవ నాయుడు, కరస్పాండెంట్ కృష్ణమూర్తి నాయుడు, హెడ్మాస్టర్ ప్రియా, అధ్యక్ష కార్యదర్శులు ఎం వి రమణ సుకుమార్ రాజు సభ్యులు మనోహర్ యాదవ్ లు ఆకాంక్షించారు. శనివారం పాఠశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో మానవతాచే పదివేల రూపాయల చెక్కును లాస్య తల్లి గీతా కు అందజేశారు. చిన్నతనం నుంచి సేవా దృక్పథంతో విద్యార్థులు మెలగాలని క్రమశిక్షణతో ఎదగాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. మంగళం బీ సీ ఎం హై స్కూల్లో 9వ తరగతి చదువుతున్న కే లాస్య అనే విద్యార్థినీ రోప్ జంపింగ్ ఈవెంట్ ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ కు ఎంపికవడంలో పాఠశాల యాజమాన్యం కృషి అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్ధంతి కార్యక్రమం లో పాల్గొన్న సాగర్ షేట్కార్



**మన ప్రజా ప్రతినిధి నారాయణఖేడ్ నవంబర్/16/** నాగల గిద్ద మండల్ %ఒ%గ్రామానికి చెందిన ఉమ్మడి మనూర్ మండలం %జూఖఎం% చైర్మన్ శ్రీకాంత్ గ తండ్రి కి.శే వీరన్న వర్ధంతి కార్యక్రమం లో యువనేత సాగర్ షేట్కార్, పీసీసీ సభ్యులు శంకరయ్య స్వామి పాల్గొని కి. శే వీరన్న ఫోటోకి పూలు వేసి నివాళులు అర్పించరు నాగల్గిద్దా మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్,సంగు పటేల్, శివ కుమార్, విజయ్ కుమార్ స్వామి, రాజు తదితరులు కలరు

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించిన మెదక్ డి ఇ, ఓ రాధా కృష్ణ






**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 16,** క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దారుడ్యానికి ఎంతో ఉపయోగపడతాయని ,రాష్ట్రస్థాయి క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులను జాతీయ స్థాయికి పంపించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా క్రీడల్లో పాల్గొనాలని మెదక్ జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ డాక్టర్ రాధాకృష్ణ అన్నారు, చేగుంట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 16 నుండి 18వ తేదీ వరకు 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడా పోటీలను మెదక్ జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ డాక్టర్ రాధాకృష్ణ జ్యోతి వెలిగించి ఆరంభించారు, అనంతరం వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులు వందన సమర్పణ నిర్వహించారు ఈ క్రీడలలో తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల నుండి 240 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగింది, క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు ప్రముఖ సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి ఆర్థిక సహాయంతో పాటు బహుమతులను ఇవ్వడం జరిగింది, పోటీలకు వచ్చిన క్రీడాకారులకు పిఈటిలకు భోజన వసతి కల్పించారు, క్రీడోత్సవాలకు హాజరైన అతిథులకు వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ప్రముఖ సంఘ సేవకులు పరంజ్యోతి శాలువా మెమెంటోలతో సన్మానించారు అనంతరం జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ, జిల్లా వాలీబాల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్,మండల విద్యాధికారి నీరజ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,మాజీ ఎంపీపీ శ్రీనివాస్, ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి, లు తాను మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని క్రీడలతో స్నేహ సంబంధాలు పెరుగుతాయన్నారు , రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను జాతీయస్థాయి పంపించడం జరుగుతుందని క్రీడల్లో గెలుపు ఓటమి సహజం కాబట్టి ఓటమి చెందిన క్రీడాకారులు నిరుత్సాహపడకుండా రేపటి గెలుపుకు ముందుకు పోవాలని కోరారు ఈ కార్యక్రమం లో చంద్రకళ, కర్ణం గణేష్ రవికుమార్, వివిధ జిల్లాల క్రీడోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా జర్నలిస్ట్ లను సన్మానం చేసిన బుడ్డ భాగ్యరాజ్, డాక్టర్ అఫ్సర్



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట నవంబర్, 16.**
మెదక్ జిల్లా తూప్రాన్ మండలం జర్నలిస్ట్ లను జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా దుర్గా మాత రియల్ ఎస్టేట్ కైలాస్ రాం చంద్రం గుప్త, బుడ్డ భాగ్యరాజ్,డాక్టర్ అఫ్సర్, కుమ్మరి రమేష్, యాదగిరి, బల్ రాం రెడ్డి ల బృందం ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా కైలాస్ రాం చందర్ గుప్త మాట్లాడుతూ తూప్రాన్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి అహర్నిశలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని గుర్తు చేశారు. అనంతరం బుడ్డ భాగ్య రాజ్ మాట్లాడుతూ పత్రికా రంగం సమాజానికి అద్దంగా నిలుస్తుంది. నిష్పక్షపాతంగా, ధైర్యంగా, నిజాయితీతో ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే పాత్రికేయుల కృషి ఎనలేనిది అని అన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలను సమన్వయంతో ప్రజలకు అందించి, సమాజం చైతన్యవంతం కావడానికి సహాయపడుతున్న పాత్రికేయులందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటూ, జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు డాక్టర్ జానకిరామ్, బుక్క అశోక్, ఐ.రవీందర్, శివ శంకర్ గౌడ్, పెద్ది గారి నగేష్, గైనిభైటి భాస్కర్ గౌడ్, ఎస్. సంధీప్, రాజ శేఖర్, జయ్ పాల్ రాథోడ్, గౌస్ భాయ్, అఖిల్ భాయ్, భూషణం చారి, గడ్డం ప్రశాంత్ కుమార్, వి.శివ కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, హరి ప్రసాద్, పూర్ణ రాజు, డి.కృష్ణ, పి.ఆంజనేయులు గౌడ్ , కే.వేణుగోపాల్, చందూ, కే.మోజేస్, వి.దయానంద్ గౌడ్, హర్ష వర్ధన్ గౌడ్ తదితరుపాల్గొన్నారు

# రిజర్వేషన్లు 50%

**-రిజర్వేషన్లు 50% మించకూడదన్న నిబంధనను ఎత్తివేయాలి బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు డిమాండ్**




**నల్గొండ//మనప్రజాప్రతినిధి దినపత్రిక** చట్టసభల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించి ఉండరాదన్న సుప్రీంకోర్టు నిబంధనలను ఎత్తివేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు

శనివారం నాడు ఆయన నల్లగొండ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎల్ శ్రవణ్ కుమార్ నల్లగొండ బీసీ హక్కుల సాధన సమితి నల్లగొండ జిల్లా కమిటీ కన్వీనర్ సురిగి చలపతితో కలిపి బీసీ కమిషనర్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ .. స్థానిక సంస్థలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని ఇప్పుడున్న 20 శాతం రిజర్వేషన్ బీసీ జనాభా కు ఏ మాత్రం సరిపోదని, వార్షిక బడ్జెట్లో ప్రతి సంవత్సరం 50% బడ్జెట్ ను బీసీలకు కేటాయించాలని, చట్టసభల్లో పార్లమెంటు అసెంబ్లీ లో బీసీలకు జనాభా దాబాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ రద్దు చేయాలని ఐదు శాతం జనాభా లేనివారికి 10 శాతం రిజర్వేషన్ కల్పించడం వలన బీసీలు అత్యధిక నష్టపోతున్నారు కాబట్టి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పునః పరిశీలించాలని ఆయన డిమాండ్ చేశారు

ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు స్కాలర్షిప్లు పెంచాలని పూర్తి రెయంబర్స్మెంట్ చెల్లించాలని మరియు పాత బకాయిలను తక్షణమే విడుదల చేయాలని వసతి గృహాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించి సొంత భవనాలు నిర్మించాలని ఆయన కోరారు

మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు 50 శాతం సబ్ కోటా కేటాయించాలని సంచార జాతులకు మరియు ఎంబీసీలకు ప్రత్యేకంగా రిజర్వేషన్లు వారి జనాభా నిష్పత్తిలో వర్గీకరించి అమలు చేయాలని అన్ని జిల్లాలలో బీసీ స్టడీ సెంటర్ ఏర్పాటు చేయాలని కోచింగ్ ఉచిత రెసిడెన్షియల్ వసతి కల్పించాలనే పలు డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని వారు అందించారు

## నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్న కౌన్సిలర్లకు ధన్యవాదాలు

**మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్**




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ నాగారం** నాగారం పురపాలక సంఘం కార్యాలయం నందు మున్సిపల్ చైర్మన్ శ్రీ కౌకుట్ల చంద్రా రెడ్డి గారి అధ్యక్షతన సాదరణ సమావేశంకు పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మల్కాజ్గిరి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో 20 వార్డులలో అభివృద్ధి పనులకు గాను 7 కోట్ల 8 లక్షలకు సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు ఇతర పనులకు తీర్మానం చేయడం జరిగింది.ఈ సమావేశం నందు పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మల్కాజ్గిరి గారు మాట్లాడుతూ అన్ని రంగాలలో నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కృషి చెయ్యాలని కోరారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి, వైస్ చైర్మన్ బందారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్లు, వాటర్ బోర్డు మేనేజర్, విద్యుత్ శాఖ సిబ్బంది, ఇతర మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల పూజ కోసం తెరుచుకున్న శబరిమల ఆలయం

**పాతానమిట్టె, నవంబర్ 16:** శబరిమల అయ్యప్పకు చెందిన మండల పూజా సీజన్ ప్రారంభమైంది. ఇవాళ అయ్యప్ప ఆలయాన్ని తెరిచారు. వేల సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నారు. శనివారం తెల్లవారుజామున ప్రధాన పూజారి అరుణ్ కుమార్ నంబూద్రి ఆలయ ద్వారాలను తెరిచారు. తలుపులు తీయగానే.. శరణం అయ్యప్ప అంటూ శబరిమల ఊగిపోయింది. శుక్రవారం నుంచే సన్నిధానంకు భక్తుల రాక మొదలైంది. వర్చువల్ క్యూ విధానం ద్వారా శనివారం 70 వేల మంది భక్తులు బుకింగ్ చేసుకున్నారు. స్పాట్ బుకింగ్ల ద్వారా మరో 10 వేల మంది బుక్ చేసుకునే అవకాశం ఉన్నది. అయ్యప్ప స్వామి ఆలయాన్ని మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు మూసివేయనున్నారు. ఆ తర్వాత రాత్రి 11 గంటల వరకు దర్శనం ఉంటుంది. ప్రతి రోజు నెయ్యి అభిషేకం తెల్లవారుజామున 3.30 నిమిషాలకు ప్రారంభం అవుతుంది. ఉదయం 7.30 నిమిషాలకు ఉషా పూజ ఉంటుంది. మధ్యాహ్నం 12.30 నిమిషాలకు ఉచ్చ పూజ నిర్వహిస్తారు. సాయంత్రం 6.30 నిమిషాలకు దీపారాధాన ఉంటుంది. రాత్రి 9.30 నిమిషాలకు అతజాపూజ నిర్వహిస్తారు. భారీ సంఖ్యలో భక్తులు వస్తున్న నేపథ్యంలో దర్శన సమయాన్ని రోజుకు 18 గంటలకు పెంచారు. మండల పూజ సీజన్ సందర్భంగా తొలి రెండు వారాల పాటు వర్చువల్ క్యూ బుకింగ్ ఫుల్ అయ్యింది. 14 రోజుల వరకు బుకింగ్ ఖాళీ లేదు.